నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 8 మే 2024 8 పేజీలు



# నమో మంత్రం
# బండిని గట్టెక్కిస్తుందా...



- కరీంనగర్ లో కమలం మళ్ళీ వికసిస్తుందా...
- కేంద్ర ప్రభుత్వ అభివృద్ధితో ప్రజల ముందుకు...
- త్రిముఖ పోరులో పైచేయి అవుతుందా...

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బోనాల వెంకటేశ్

కరీంనగర్ ఎంపీ బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కు ఈ పార్లమెంటు ఎన్నికలు కీలకంగా మారాయి.కేంద్రంలో నరేంద్ర మోడి నాయకత్వంలో బీజేపి ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో కరీంనగర్ లో విజయం సాధించి ప్రభుత్వ ఏర్పాటులో తనవంతు పాత్ర పోషించాలని కృత నిశ్చయంతో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ... అభివృద్దే తనను గెలిపిస్తుందని ప్రజా క్షేత్రంలోకి వెళ్తున్నారు.కానీ క్రితం కంటే ఈ ఎన్నికలు భిన్నంగా వుండటం.... ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఏర్పటైనందున... రెండు జాతీయ ప్రధాన పార్టీల మధ్య పోరు జరుగుతుండడం... మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ స్థానాన్ని కీలకంగా తీసుకోవడంతో త్రిముఖ పోరు నెలకొని బండి సంజ య్ కి గట్టి సవాల్ గా మారింది.బండి సంజయ్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని కేవలం రాముని గుడి,హిందూ మతం పేరు చెప్పుకుంటూ ఓట్లు అడుగుతున్నదని ప్రత్యర్థులు ఎదురు దాడికి దిగుతున్నారు.ఎవరు ఏమను కున్నా ప్రజా క్షేత్రంలో ప్రజలకు అన్ని తెలుసునని ...నేను లోకల్ అని... ఈ దేశానికి బీజేపి,నరేంద్ర మోడీ అవసరం ఎంతో ఉందని... తాను ప్రజలకు చేసిన సేవనే మరోసారి గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా కరీంనగర్ లో నమో మంత్రం పనిచేసి కమలం మళ్ళీ వికసిస్తుందో చూడాలి...

## శాంతించిన భానుడు..
# కరుణించిన వరుణుడు...

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

నిన్నటి వరకు భానుడు తన ఉగ్రరూపాన్ని చూపటంతో వేడిమి, వడగాలులతో ప్రజలంతా ఉక్కిరిబిక్కిరి అయిపోయారు.ఎండ తీవ్రతతో ఉదయం పది గంటల నుంచే అంతా ఇళ్లకు పరిమితం అయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏప్రిల్ నుంచే 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంగళ వారం కాస్త భానుడి శాంతించి వరుణ దేవుడు కరుణించడంతో ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలు ఉపశమనం పొందు తున్నారు. విదర్భ నుంచి తమిళనాడుకు విస్తరించిన ద్రోణి ప్రభావం వల్ల మంగళ వారం మధ్యాహ్నం నుండి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది ఒక్కసారిగా వాతావరణం (మిగతా 2లో)









# ట్రాక్టర్ బోల్తా
- ఇద్దరు యువకులు మృతి

సూర్య మల్లాపూర్

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. గ్రామ శివారు నుండి మొరం తరలిస్తున్న క్రమంలో ముత్యంపేట డి29 ఉపకాలువ మూల మలుపు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ముత్యంపేట్ (మిగతా 2లో)



## నేడే వేములవాడకు
# ప్రధాని నరేంద్రమోదీ రాక
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

సూర్య వేములవాడ

2 లో



# వర్షం కారణంగా సిఎం రేవంత్ రెడ్డి పర్యటన రద్దు

2 లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి



### నాలుగు మండలాల తాగునీటి సమస్యపై

# సమావేశం నిర్వహించిన జిల్లా అధికారులు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో మిషన్ భగీరథ కార్యాలయంలో తిమ్మాపూర్ చిగురుమామిడి గన్నేరు వరం మానకొండూర్ నాలుగు మండలాల డ్రింకింగ్ వాటర్ త్రాగునీటి సరఫరా, పంచాయతీల నిర్వహణ మీద సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ డివిజనల్ పంచాయతీ అధికారి కరీంనగర్ రాంబాబు హాజరు అయినారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా అన్ని గ్రామాల్లో కార్యాచరన ప్రణాళిక రూపొందించుకున్నామని దాని ప్రకారం క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు అందరు కూడా మంచినీటి సరఫరా లోపం లేకుండా చూడాలని ఎక్కడ ఏ లోపం ఉన్న వెంటనే సరి చేయాలని ప్రజలకు కావాల్సిన మంచినీరు అందించాలని బల్క్ వాటర్ సప్లై నిర్వహణ ఏ విధంగా ఉంది అనే విషయం ఎప్పటికిఅప్పుడు పరిశీలన చేయాలనీ, బల్క్ వాటర్ సప్లై సరిపోని చోట లోకల్ సోర్స్ ద్వారా కూడా మంచినీటిని అందించాలని నీటిని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని క్లోరోస్కోప్ ద్వారా నీటిని పరీక్ష చేయాలని పైప్లైన్ గేట్ వాల్ రిపేర్లు మోటర్ రిపేర్ లు ఏమైనా ఉంటే వెంటనే రిపేర్ చేపించి నీటి సరఫరా జరపాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలని ప్రతినిర్మాణానికి ఇంటి పన్ను విధించాలని నివాసేతార భవనాలకు ఇండస్ట్రీలకు రైస్ మిల్ లకు అన్నిటికి కూడా ఇంటి పన్ను విధించాలని గ్రామాల్లో ఉన్న ప్రతి దుకాణానికి ట్రేడ్ లైసెన్స్ విధించాలని సానిటేషన్ నిర్వహణ డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ వర్మి కంపోస్టు తయారీ తడిచేత పొడి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని వైకుంఠధామాలను వినియోగంలోకి తేవాలని ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కల్పించాలని లేబర్ ఇంప్రూవ్మెంట్ తేవాలని వై రేట్ పడేలా చూడాలని అవెన్యూ ప్లాంటేషన్, ఇతర ప్లాంటేషన్, నర్సరీలకు సక్రమంగా నీరిందించాలని నాటిన మొక్క ప్రతి మొక్క బతికేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిమ్మాపూర్ ఎంపీడీవో విజయ్ కుమార్, మానకొండూరు ఎంపీడీఓ నర్సయ్య ,గన్నేరువరం



ఎంపీడీఓ శంకర్, చిగురుమామిడి సూపరింటెండెంట్ ఖాజా మొయినుద్దీన్, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గ్రిడ్ రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంట్రా అంజన్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు గ్రిడ్ రామ్ కుమార్, ఇంట్రా సూర్య ప్రకాష్ నాలుగు మండలముల అసిస్టెంట్ ఇంజనీర్ ఇంట్రా %ఛ% గ్రిడ్ మరియు మానకొండూరు ఎంపీవో రాజేశ్వర్ రావు, చిగురుమామిడి ఎంపీవో శ్రవణ్ కుమార్, తిమ్మాపూర్ ఎంపీవో కిరణ్ కుమార్, గన్నేరువరం ఎంపీవో నర్సింహా రెడ్డి ,ఉపాధి హామీ పథకం %ఆజూశీ% లు నాలుగు మండలాల పంచాయతీ కార్యదర్శులు ,ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ లు, మండల కంప్యూటర్ ఆపరేటర్లు, గ్రిడ్ పంప్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఉరుములు మెరుపులతో భారీ వర్షం

### - కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలో మంగళవారం అకాల వర్షాలు అతలా కుతలం చేశాయి. ఉరుములు మెరుపులతో భారీ వర్షం, రాళ్ల వాన కురిసింది. అయితే చొప్పదండి వ్యవసాయ మార్కెట్ తో పాటు మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది.



వేల ఎకరాల వరి ధాన్యం, మామిడి పంటలకు నష్టం వాటిల్లింది.రాగంపేట కొనుగోలు కేంద్రంలో, చొప్పదండి మార్కెట్ లో వరి ధాన్యం నీట మునిగింది. అలాగే మామిడి తోటలకు సైతం నష్టం వాటిల్లింది. కోతకు సిద్ధం గా మామిడి కాయలు రాలి నెల పాలయ్యాయి.నోటికి వచ్చిన పంటలు నీట మునగడం తో ఆరుగాలం కష్టించి చేసిన శ్రమ అంతా వృధా అయిందంటూ అన్న దాత ఆందోళన వ్యక్తం చేశారు. పలు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలు జాప్యం చేశారని, పలు చోట్ల లారీలను సమాకుర్చడంలో అధికార యంత్రాంగం విఫలం అయ్యారని రైతులు ఆరోపించారు. వాతావరణ శాఖ రెండు



మూడు రోజుల ముందు నుంచే భారీ వర్షాలు ఉన్నాయని హెచ్చరికలు చేస్తున్నప్పటికీ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటం అవుతుందని రైతు లు ఆవేదన వ్యక్తం చేశారు.

# వర్షం కారణంగా సిఎం రేవంత్ రెడ్డి పర్యటన రద్దు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లో మంగళవారం జరగాల్సిన సిఎం రేవంత్ రెడ్డి జన జాతర సభ వర్షం కారణంగా అర్ధంతరంగా రద్దు అయ్యింది.మంగళ వారం కురిసిన అకాల వర్షానికి ఏర్పాటు చేసిన సభ వేదిక,ప్రాంగణం మొత్తం గాలికి పడిపోయాయి.దీనితో జరగాల్సిన సభ వాయిదా పడిందని కాంగ్రెస్ వర్గాలు ప్రకటించాయి.



# జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన ప్రవేశ పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్ష మంగళవారం మంథని జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైంది. ఈ నెల 11 వరకు జరిగే పరీక్షల్లో మొదటి రోజున రెండు సెషన్స్లో విద్యార్థులు పరీక్షలు వ్రాశారు. ఉదయం జరిగిన పరీక్షల్లో 100 మందికి గాను 91 మంది హాజరు కాగా, మధ్యాహ్నం 100 మందికి 94 మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష హాల్లోకి పంపించారు.



# శాంతించిన భానుడు.. కరుణించిన వరుణుడు...

(మొదటి పేజీ తరువాయి)

మారిపోయింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసాయి. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈ అకాల వర్షాలతో రైతన్నలకు అపార నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వరి ధాన్యం వర్షానికి తడిసిపోవడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఈదురుగాలులతో మామిడి రైతులు సైతం తీవ్రంగా నష్టపోయామంటూ వాపోతున్నారు. నేటి నుంచి మరో 2 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.



# వాహన తనిఖీల్లో సరైన ఆధారాలు లేని 2,57,870 /- నగదు స్వాధీనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గీతా భవన్ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ కొత్తపల్లి హవేలీ కి చెందిన మామిడాల సతీష్ (41) నుండి సరైన ఆధారాలులేని (2,57,870 /-) రెండు లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన డబ్బును తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని తెలిపారు.

# నేడే వేములవాడ కు ప్రధాని నరేంద్రమోదీ రాక

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణం,బాల్ నగర్,కోర్టు మైదానంలో నేడు ఉదయం 8:30 గంటలకు భారతీయ జనతా పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం నిర్వహించనున్న బహిరంగసభలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ వేములవాడ పట్టణానికి రానున్నారు.తీవ్ర స్థాయిలో ఎండల నేపథ్యంలో ఉదయం 8 గంటలకే వేములవాడ రాజన్నను దర్శించుకొని అనంతరం నేరుగా బహిరంగ సభాస్థలికి ప్రధాని మోదీ చేరుకోనున్నారు. ప్రధాని మోదీ పర్యటనను పురస్కరించుకొని పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు సంయుక్తంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ట్రాక్టర్ బోల్తా

(మొదటి పేజీ తరువాయి)

గ్రామస్థుడు డ్రైవర్ గొండా రాజేష్ (25), హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన షేక్ హైదర్ (18) ట్రాక్టర్ కిందపడటంతో తీవ్ర గాయాలపాలయ్యారు. అధిక రక్తస్రావంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు. రక్తపు మడుగులో యువకులను చూసిన స్థానికులు చలించి కన్నీరు మున్నీరుగా విలపించారు. సంఘటన స్థలానికి ఎస్ఐ కిరణ్ కుమార్ చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు హైమద్ తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 100% పూర్తి కావాలి

- అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 100% ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పై పలు శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగుల వివరాలను శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు మంగళవారం, బుధవారం వరకే గడువు ఉందని తెలిపారు. ఆయా శాఖల్లో ఓటు హక్కు వినియోగించుకోని ఉద్యోగులకు తక్షణమే సమాచారం ఇవ్వాలని సూచించారు. లిస్టు తయారు చేసుకుని ఫోన్లో సమాచారం ఇచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు ఏ ఒక్కరూ మిస్ కాకుండా చూడాలని, తప్పనిసరి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. కరీంనగర్ లోని సెయింట్ అల్ఫోన్స్ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు. ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి 8 వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని సూచించారు. ఈ మేరకు సిబ్బంది కేంద్రంలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

**పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి..**

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఇబ్బందులు పడకుండా అధికారులు అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. తాగునీరు, కూలర్లు, షామియానాలు, కార్పెట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎండా కాలం నేపథ్యంలో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా తగిన క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా ఓటర్లు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

**పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలి..**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 342 ప్రభుత్వ పాఠశాలల్లో మరమత్తు పనులను అధికారులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పాఠశాలల్లో మరమ్మత్తు పనుల ప్రగతిపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పాఠశాలల వారీగా పనుల ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 10వ తేదీలోగా పాఠశాలల్లో పనులన్నీ పూర్తి కావాలని సూచించారు. పాఠశాలల్లో విద్యుత్ పనులు, టాయిలెట్స్, అదనపు గదుల నిర్మాణం, తాగునీటి వసతి కల్పనతో పాటు వివిధ మరమత్తు పనులను చేపట్టాలని పేర్కొన్నారు. విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులు తరచూ పనులను పర్యవేక్షించాలని, నాణ్యతతో పనులు జరిగేలా చూడాలని తెలిపారు. పనులు పూర్తయిన చోట మూడు శాతం అడ్మిన్ చార్జీలను స్వశక్తి మహిళలకు అందించాలని సూచించారు. ఎంబీ రికార్డులను పక్కాగా చేపట్టాలని, పనులు పూర్తయిన చోట నిధులు విడుదల చేయాలని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిం చవద్దని, పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పి సీఈవో శ్రీనివాస్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డీఈఓ జనార్దన్ రావు, పరిశ్రమల శాఖ జిఎం నవీన్ కుమార్, డీఆర్డిఓ శ్రీధర్, డీపీఓ రవీందర్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో ఓటు హక్కు పై అవగాహన సదస్సు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ట్ ఆఫ్ విలింగ్ రాష్ట్ర ఉపాధ్యాయుల కోఆర్డినేటర్ గంగిశెట్టి అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ఓటు ఎంతో విలువైనదని ఓటు అనేది ప్రతి సామాన్యునికి ఆయుధం అని తెలియజేశారు. అదేవిధంగా భారత ఎన్నికల సంఘం ఎంతో శ్రమతో ఎన్నికల కోసం ఏర్పాట్లు చేస్తుందని ఒక ఉదాహరణ కూడా చెప్పారు అండమాన్ నీకొబార్ దీవుల్లో ఉన్న పిలోపాటియా దివిలో



ఎన్నికల ఏర్పాట్ల కోసం అధికారులు తమ ప్రాణాలను పనంగా పెట్టి 24 గంటలు నీటిలో ప్రయాణం చేసి తొమ్మిది మంది ఓటర్ల కోసం ఎన్నికల ఏర్పాట్లు చేశారు. కావున దీనిని బట్టి ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు విలువ ఎంత ఉన్నదో వివరించారు మే 13వ తేదీన ఓటు హక్కు ఉన్న ప్రతి ఓటరు తమ ఓటును విధిగా వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ యం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకోసారి వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం గణనీయంగా తగ్గుతుందని విచారం వ్యక్తం చేశారు. ఇకనైనా యువత మేల్కొని ఉత్సాహంగా ఓట్ల పండుగలో పాల్గొని విలువైన ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. యువత తమవంతుగా ఇతరులను ఓటు వేసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సి హెచ్ ప్రకాష్ రెడ్డి, వి వినోద్, ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ యం శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్ అలిగేటి శ్రవణ్ కుమార్ ఎన్ స్ స్ కోఆర్డినేటర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య శంకరపట్నం**

అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, మృతి చెందిన ఘటన మండలంలోని అంబాల్ పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం అంబాల్ పూర్ గ్రామానికి చెందిన గొల్లెల సమ్మయ్య,(53) అతనికి ఉన్న భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం, గడుపుకుంటూ కుటుంబ అవసరాలకు వ్యవసాయ ఖర్చుల నిమిత్తం చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురై శనివారం ఉదయం వ్యవసాయ పొలం వద్ద కు వెళ్లి పురుగుల మందు తాగాడు. పొలం వద్దకు వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య వెళ్లి చూడగా పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉన్న సమ్మయ్యను చూసి వెంటనే 108



వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ, మంగళవారం ఉదయం మృతి చెందినట్లు,తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తె,లు ఇద్దరు కుమారులు మృతుడి భార్య వెంకటమ్మ కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు.

## బత్తుల భూమయ్య సేవలు మరువలేనివి

### -మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

**సూర్య చొప్పదండి**

మండల విద్యాధికారిగా విధులు నిర్వర్తించి ఎండ దెబ్బతో మృతి చెందిన భత్తుల భూమయ్య సేవలు సమాజంలో మరువలేనివని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య అన్నారు. ఈ మేరకు భూమయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ ఎండపల్లి, వెల్గటూర్, ధర్మపురి, బుగ్గారం మండలాల విద్యాధికారిగా విధులు నిర్వర్తించి ఆయన అందరి మన్ననలు పొందారని అన్నారు. విద్యావేత్తగా దళిత సంఘాల నాయకుడిగా సమాజానికి ఆయన అందించిన సేవలకు వెలకట్టలేమని అన్నారు ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్టిసి అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దొంత రాజయ్య, చొప్పదండి అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు కదారి గంగరాజు, ఎస్సారెస్పీ విశ్రాంత ఉద్యోగి కదారి అనంతయ్య, మాల మహానాడు యువ నాయకులు కళ్లెం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షం... అపార నష్టం...

**సూర్య చిగురు మామిడి..**

మంగళవారం కురిసిన అకాల వర్షాలతో అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో పలుచోట్ల ఐకెపి సెంటర్లలో ఆరబోసిన వరి ధాన్యం తడిసిపోయింది. ఈదురు గాలులతో మామిడి పండ్లు నేలరాలడంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. భారీ గాలులకు విద్యుత్ స్తంభాలు, చెట్లు నెలకొరిగాయి. రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య వీణవంక**



అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన పోతరాజు పోచాలు (45) అనే వ్యక్తి తనకున్న వ్యవసాయ భూమిలో ప్రస్తుత కాలంలో వేసిన వరి, మొక్కజొన్న పంట సాగుచేయగా నీరు సరిగా అందక పంట ఎండిపోయిందని, తనకు తెలిసిన వారి దగ్గర, బంధువుల నుండి పెట్టుబడులకు తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక జీవితం పై విరక్తి చెంది ఈ నెల 1న గడ్డి మందు త్రాగగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## పోలీసుల తనిఖీల్లో 1.10 లక్షల నగదు స్వాధీనం

**సూర్య హుజురాబాద్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హుజురాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టిన నేపథ్యంలో ఒక వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా 1.10 లక్షల రూపాయలు తీసుకొని వెళ్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు హుజురాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్ తెలిపారు. హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన బొల్లవేణి సాంబయ్య వద్ద నగదు లభించిందని, దానికి ఎలాంటి ఆధారాలు ఆయన చూపకపోవడంతో నిబంధనల ప్రకారం సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా తమ అవసరాల నిమిత్తం డబ్బు తీసుకొని వెళ్లాలంటే ఆధారాలు తమ వెంట ఉంచుకోవాలని, లేని పక్షంలో వాటిని జప్తు చేయడం జరుగుతుందని, అవసర నిమిత్తం డబ్బు కావలసినవారు 50 వేల రూపాయల లోపు తీసుకొని వెళ్లవచ్చని, అంతకు పైన తీసుకెళ్లాలంటే మాత్రం ఆధారాలు తప్పనిసరి చూపాలని ఆయన తెలిపారు.


సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 8 మే 2024


# ఈదురు గాలుల వర్షం రైతుల పాలిట శాపం

**- అకాల వర్షం అపార నష్టం తడిసిపోయిన ధాన్యం ఆందోళన చెందుతున్న అన్నదాతలు**
**- శోక సంద్రంలో రైతన్న**

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కష్టపడి పండించిన పంటలు, కోతకు వచ్చిన సమయంలో ప్రకృతి కారణంగా. ఈ సంవత్సరం కూడా రైతుల కంట కన్నీరే మిగిలిస్తుంది. కనీసం పెట్టుబడి పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని రైతన్న కంటనీరు పెడుతున్నారు. ఇప్పటికే చీడపురుగులు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉరుములు మెరుపులు ఈదురుగాలుల తో కూడిన వర్షం కురిసింది మంగళవారం సాయంత్రం భారీ వేగంతో ఈదురుగాలులు వచ్చాయి. దీంతో మండల వ్యాప్తంగా కోతకు వచ్చిన వరి, మొక్కజొన్న నేలకు ఒరిగింది వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వడ్లు తడిసి వరదకు వారి ధాన్యంలో మట్టి కలిసినవి ముద్ద అయినవి. అనుకోకుండా వచ్చిన ఈదురు గాలుల కారణంగా రైతులు నష్టపోయారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్‌లో మంగళవారం తెల్లవారుజామున తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ప్రవేశించిన దుండగులు బీరువా పగలగొట్టి 20 వేల నగదు తులం నర బంగారం చోరీకి పాల్పడ్డారు. ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా పట్టణంలో వరుస చోరీలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారు.

## ఆటో యూనియన్ సభ్యులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య ఎండపల్లి**



మండలం లోని గుల్ల కోట గ్రామం లోని జనగామ దేవరాజు తండ్రి ,ఇటీవల అనారోగ్యంతో చనిపోగా. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మీ నరసింహస్వామి ఆటో యూనియన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్ముల పోశయ్య, మందంపల్లి లచ్చయ్య, కల్మనూరి మల్లేశం, గూడ రాజేశం, బాసరపు అశోక్, పొన్నం లక్ష్మణ్, గొల్లపల్లి సత్తయ్య, గుండారపు రమేష్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య,రాయికల్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ లో 2008-09 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మంగళ వారం జరిగింది.ఈ సందర్భంగా తాము చదువుకున్న పాఠశాలలో తమ చిన్ననాటి పాఠశాల గుర్తులను జ్ఞాపకం చేసుకున్నారు. తదనంతరం తమకు విద్యను అందించిన గురువులను ఘనంగా సన్మానించారు.అప్పటి ఉపాధ్యాయులు తమ విద్యార్థుల అనుబంధాలను గుర్తుచేసుకుంటూ,తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు, చీటి భూపతిరావు,జక్కుల రాజేంద్ర ప్రసాద్,కట్కం మధు,సంజన,బందేల తిరుపతి,తాజామాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,ఉపసర్పంచ్ అన్నవేని వేణు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం తూకంలో మోసం చేస్తున్నారని అధికారులకు రైతుల ఫిర్యాదు

**సూర్య, రాయికల్**



మండలంలోని కుమ్మరి పెల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రములో ధాన్యం తూకంలో మోసం చేస్తున్నారని రైతులు మంగళవారం మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం ఒక్కో సంచికి వెయిట్ లాస్ పేరుతో కిలో నుండి రెండు కిలోల వరకు అధికంగా తూకం చేస్తూ,రైతులను మోసం చేస్తున్నారని,ఇదేంటని ప్రశ్నిస్తే ఇష్టం ఉన్నచోట చెప్పుకోండనీ కేంద్రం నిర్వాహకులు తెలుపుతున్నారు అని రైతులు వాపోయారు.జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతూ మండల రెవెన్యూ అధికారి తహసిల్దార్ కి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమములో రైతులు ఆశాలు,తిరుపతి,అంజయ్య,సంజీవ్ రెడ్డి,పవన్, నవీన్, పి.ఆర్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్. ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడుగా సురేష్

**సూర్య,రాయికల్**



మండలం లోని ఆయోధ్య గ్రామ బి.ఆర్. ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గా బండారి సురేష్ గౌడ్ నియామకం అయ్యారు.ఈ సందర్భంగా సురేష్ కి నియామక పత్రం నీ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేసారు.పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం నూతన కార్యవర్గం ను ప్రకటించారు. గ్రామ శాఖ ఉపాధ్యక్షుడిగా రాజ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గా రవీందర్,కార్య దర్శి గా చొప్పదండి తిరుపతి,బిసి సెల్ అధ్యక్షుడు గా పాలికా శ్రీనివాస్, కార్య వర్గ సభ్యులు గా రాజేష్,తిరుపతి లను నియమించారు.ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత గల వరి దాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- అదనపు కలెక్టర్ రాంబాబు**

**సూర్య జగిత్యాల**



నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్, మేడిపల్లి, కోరుట్ల మండలం లోని చల్గల్, కట్లకుంట, మోహన్ రావు పేట లో వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వాతావరణ మార్పు దృశ్య రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ మరియు ఏపీఎం, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

## ఆర్య వైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని సత్రం లో రామ్ బజార్ మంగళవారం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాల్గొని జగిత్యాలలో జీవన్ రెడ్డి ఆధ్వర్యంలోనే సర్దార్ సత్రం కు స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు. ఆర్యవైశ్యులంతా ఒక్కతాటిపై ఉండి రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ నిచ్చి గెలిపించాలన్నారు. అధికారంలో ఉన్న వారిని గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని కోరారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జీవన్ రెడ్డి కేంద్ర మంత్రిగా మన అందరం చూడాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు 100 ఓట్ల చొప్పున ప్రభావితం చేయగల సత్తా ఉన్న వారని అన్నారు. జగిత్యాలను ప్రాంతాలకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయగల గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొత్త మోహన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి , గిరి నాగభూషణం మంచాల కృష్ణ, పిప్పరి అనిత, గాజుల రాజేందర్ ,కమటాల శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలి

**- జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల**



వేసవి కాలంలో వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలని జగిత్యాల జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా రికార్డులను పరిశీలించారు. ల్యాబ్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలక్షన్ విధుల గురించి అవగాహన కల్పించారు. టీబీ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు.అనంతరం సారంగాపూర్ లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గల హెల్త్ సబ్ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారిని డాక్టర్ శివకుమారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కుద్దుస్, నర్సింగ్ ఆఫీసర్ దామోదర్, ల్యాబ్ టెక్నీషియన్ జలజ,వైద్యసిబ్బంది అన్నారు.

# అకాల వర్షం అపార నష్టం..

## - తడిసిన ధాన్యంతో దీనస్థితిలో రైతన్న

**సూర్య జూలపల్లి**

అకాల వర్షం రైతులను భారీ నష్టాన్ని మిగిల్చింది మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. మంగళవారం ఉదయం, సాయంత్రం ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో వేడితో అల్లాడుతున్న జనాలకు కాస్త ఉపశమనం కలిగిందని చెప్పాలి. కానీ ఆరు కాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయం లో"మూలిగే నక్క పై తాటి కాయ పడ్డట్టు"భారీగా ఈదురు గాలులతో కురిసిన వాన అన్నదాతను నిలువునా ముంచింది..ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కోలుకోలేని దెబ్బతీసింది. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి ధాన్యం తడిసి ముద్దయ్యింది..తమ కళ్ల ముందే ధాన్యం తడిసిపోవడంతో రైతు దిగాలు పడుతున్నాడు. అయితే అకాల వర్షానికి రైతులు ఆగమాగమయ్యారు. వానతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు, తూకం వేసిన బస్తాలు తడిసి పోయాయి.రాశులుగా పోసిన కొద్దిమంది రైతుల ధ్యాన్యం నీటిలో తడిసి కొట్టుకుపోయాయి. బస్తాలన్నీ తడిసి పోవడంతో రైతులు నష్టపోయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ధాన్యం అంతా నీటి మునిగిన అధికారులు, ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి కూడా చూడలేదని అన్నదాతలు వాపోతున్నారు. తడిసిన ధాన్యం కొర్రీలు లేకుండా కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇంకా మండలంలో పూర్తిస్థాయిలో వరి కోతలు కాకపోవడంతో రైతులకు భారీ నష్టం వాటిల్లిందని ఆరుగాలం కష్టపడి పంట చేతికందే సమయంలో





అకాల వర్షం,ఈదురు గాలులు, వర్షంతో అపార నష్టాన్ని తీసుకొచ్చింది. ఎన్నో ఆశలతో వేల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతన్న ఆశలు అడియశాలయ్యాయి. ఈదురు గాలులతో కురిసిన వర్షంతో రైతన్నలకు కన్నీటిని మిగిల్చాయి. భారీ ఈదురు గాలులు, వానలతో కోలుకోలేని దెబ్బతీసాయి. తమ కళ్ల ముందే వరి పంట నేలవాలాడం,ధాన్యం రాలిపోవడం, కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం తడిసి పోవడంతో కన్నీరు మున్నీరుగా రోధిస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు వర్షార్పణం కావడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..తమను ప్రభుత్వం ఆదుకోవాలని ధీన స్థితిలో కోరుతున్నారు.

### కొర్రీలు పెట్టకుండా తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలి



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం పంట కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా అకాలవర్షంతో తడిసిపోయిందని నీటిలో నానిన ప్రతి గింజను ప్రభుత్వం నిబంధనలు పక్కనపెట్టి మానవత దృక్పథంతో కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలని నిర్వాహకులు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి మిల్లులకు తరలించాలి.

**- కూసుకుంట్ల వెంకట్ రెడ్డి రైతు జూలపల్లి**

### భారీ వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



పంట చేతికందే సమయంలో అకాల వర్షంతో నేల వాలి ధాన్యం రాలిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలి. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన రంగు మారిన ధాన్యాన్ని అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి.

**- గుమ్మడి రాజిరెడ్డి, రైతు జూలపల్లి.**

# రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన ఈవీఎం యంత్రాలలో కొన్ని యంత్రాలు మరమ్మత్తులకు గురి కావడంతో రిజర్వ్ యంత్రాలను తీసుకొని పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో 125 శాతం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అందుబాటులో ఉండాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు నుంచి కొంతమేర మరమ్మత్తుకు గురైన యంత్రాలు భర్తీ చేయడంతో ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రస్తుతం 121 శాతం మాత్రమే ఈవీఎం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లో ఉన్న గ్యాప్ భర్తీ చేసేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామని, 10 బ్యాలెట్ యూనిట్లు 12 కంట్రోల్ యూనిట్లు, 5 వివిప్యాట్లు ర్యాండమైజేషన్ ద్వారా ధర్మపురి రిజర్వ్ పూల్ కు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, కలెక్టరేట్ సిబ్బంది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను వణికిస్తున్న మబ్బులు, అకాల వర్షం

## -ఆందోళనలో రైతాంగం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతులను మబ్బులు, అకాల వర్షాలు వణికిస్తున్నాయి. ఆరుగాలం పండించిన పంటను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన రైతులు వాటిని కాపాడుకోవడానికి అష్ట, కష్టాలు పడుతున్నారు. రబీ పంటగా చేతికి అందగా దానిని అమ్మే అందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కుప్పలు పోశారు. ఇక గత రెండు రోజులుగా వర్షం కురిసినట్టుగా మబ్బులు రావడం, జల్లులు పడడం, గాలి దుమారంతో రైతులు గజగజ వణుకుతున్నారు. వరి ధాన్యం కుప్పలను కాపాడుకోవడానికి నానా తిప్పల పడుతున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు కుప్పల వద్ద కాపలా కాస్తున్నారు. ఎండ రాగానే ఆరబోయడం, మబ్బు రాగానే తార్ఫిన్ కవర్లు కప్పడం చేస్తున్నారు.ఆకాశంలోని మబ్బులను చూస్తూ,వర్షం పడవద్దని మొక్కుతున్నారు. అయినప్పటికీ వరుణ దేవుడు రైతులను కరుణించకుండా వర్షం పడుతుంది. దీంతో వరి ధాన్యం తడిసి ముద్దవుతే తమ పరిస్థితి ఏంటని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులను వణికిస్తున్న మబ్బులు, అకాల వర్షం

# పిల్లల ఉల్లాసం కోసం రూమ్ టు రీడ్....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- 040-4520-9722 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజూ ఒక కొత్త కథ..**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వేసవి కాలంలో పిల్లలు ఉల్లాసంగా గడిపేందుకు రూమ్ టు రీడ్ సంస్థ ప్రతి రోజు ఒక కొత్త కథ ఆడియో రూపంలో అందిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రూమ్ టు రీడ్ ఉల్లాస సమయం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలకు లెర్నింగ్ గ్యాప్ రాకుండా ఉండటం కోసం రూమ్ టు రీడ్ సంస్థ ఐ.వి.ఆర్.ఎస్. ను వినియోగించుకొని ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసి, ఇందులో పిల్లలకు ప్రతిరోజు ఉల్లాసవంతమైన కొత్త, కొత్త కథలు ఆడియో రూపంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లలు వేసవి సెలవులలో పాఠశాలకు దూరం కాకుండా, చదువుకు దూరం కాకుండా ఇది ఎంతో దోహదపడుతుందని, మంచి నీతి కథలు, చిన్న పిల్లల కథలు ప్రతి రోజు వినడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి సైతం చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. రూమ్ 2 రీడ్ ద్వారా పిల్లలు కొత్త, కొత్త కథలను వినాలని అనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 040-4520-9722 కు ఫోన్ చేయాలని, ప్రతి రోజూ ఒక కొత్త కథ పిల్లలకు టోల్ ఫ్రీ ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, రీడ్ 2 రూమ్ సంస్థ రాష్ట్ర హెడ్ నరసింహాచారి,పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, రీడ్ 2 రూమ్ సంస్థ రాష్ట్ర ప్రతినిధులు తేజస్వి, మధు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం కట్టలింగంపేటలో మరణించిన మోత్కు పల్లి మల్లయ్య రోడ్డు ప్రమాదంలో మరణించిన చందుర్తి మాజీ సర్పంచ్ మర్రి మల్లేశం మర్రిగడ్డలో మరణించిన వాసం లస్మవ్వ గార్ల కుటుంబాలను మంగళవారం రోజున బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రుద్రంగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గంగ్ర లక్ష్మణ్ రావు బోడపట్ల కుంటయ్య పల్లికొండ సంజీవ్ రవీందర్ రావు సత్తయ్య, కుంటయ్య లచ్చయ్య మండల కో-ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ అనిల్ దారం కావ్యశ్రీ - బాల్ రెడ్డి ఏఎంసీ మాజీ డైరెక్టర్ కత్తి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ బొడిగె అనిల్ గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు దారం రాజు వనపర్తి సతీష్, బండ రవి గజవాడ జనార్దన్ కత్తి రాజు గసికంటి కిషన్ నేతికుంట రాజు సంకోజీ శ్రీనివాస్ ఎగు మామిడి కృష్ణ రెడ్డి పెరుక శంకర్ పుల్లూరి రాజు దూది లచ్చిరెడ్డి, మల్యాల శ్రీనివాస్ తదితరులులిఉన్నారు.

# మే 8లోగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

**- పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య**

**- పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకున్న పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ క్రింద పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారు తమ ఓటు హక్కును ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నందు మే -8 లోగా వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య తెలిపారు. పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద మంగళవారం పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లోనీ రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్దపల్లి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నందు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి ఎంచుకున్న వారందరూ మే 8 లోపు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

# కరీంనగర్ లో అకాల వర్షం చిత్రాలు

- రంజిత్ కరీంనగర్ ఫోటో గ్రాఫర్







# శ్రీ బద్దిపోచమ్మ ఆలయానికి బారులు తీరిన భక్తులు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి అనుబంధ ఆలయమైన శ్రీ బద్దిపోచమ్మ తల్లి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. రాజన్నను దర్శించుకున్న అనంతరం బద్ది పోచమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.మహిళలు బోనాన్ని అలంకరించి,నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని,క్యూ లైన్లలో వేచియుండి, అనంతరం పోచమ్మతల్లి కి బోనం, ఒడిబియ్యం, కల్లుసాక,సారె తో పాటుగా పట్నం మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయానికి అధికసంఖ్యలో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు







## అకాల వర్షానికి రైతులు ఆగమాగం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి రైతులు ఆగమాగం అయ్యారు.మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు కల్లాల వద్ద ఆరబోసుకున్న ధాన్యం తడిసింది.ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యం చేతికందే సమయంలోనే వర్షం వల్ల తడవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. కోతకొచ్చిన వరి మల్లు వద్ద కూడా కొంతమేరకు తడిసిపోయాయి.అదే విధంగా గాలి దుమారానికి కోత దశకు వచ్చిన వరిపంట నేలమట్టమైంది. పంట చేతికొచ్చే సమయంలో నష్టం వాటిల్లడంతో పలువురు రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. పలు చోట్ల రోడ్లపై చెట్లు విరిగిపడిపోవడంతో విద్యుత్ వైర్లు తెగిపోయి విద్యుత్ సరఫరా కొద్దిసేపటి వరకు నిలిచిపోయింది.దీంతో విద్యుత్ అధికారులు గంటల తరబడి శ్రమించి సరఫరాను పునరుద్ధరించారు.

## మండల విద్యాధికారి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలి ఎంఏ ఖాద్రీ.

**సూర్య, శంకరపట్నం**

ఎన్నికల విధుల్లో పాల్గొంటూ ఈనెల 4వ తేదిన వడదెబ్బతో మరణించిన వెలగటూర్,ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి మండలాల మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ,గత నెల 18 నుండి పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధుల్లో స్టాటిస్టికల్ సర్వేల్లియన్స్ టీం సభ్యులుగా విధులు నిర్వహిస్తూ, ఎండవేడికి తట్టుకోలేక వడదెబ్బకు గురై ఈనెల 4న మరణించిన మండల విద్యాధికారి భూమయ్య కుటుంబానికి ప్రభుత్వం ఎన్నికల విధుల నామ్స్ ప్రకారంగా ఎక్స్ గ్రేషియా చెల్లించి అతన్ని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

## బత్తుల భూమయ్య సేవలు మరువలేనివి

-మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

**సూర్య, చొప్పదండి**

మండల విద్యాధికారిగా విధులు నిర్వర్తించి ఎండ దెబ్బతో మృతి చెందిన భత్తుల భూమయ్య సేవలు సమాజంలో మరువలేనివని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య అన్నారు. ఈ మేరకు భూమయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తు ఎండపల్లి, వెల్గటూర్, ధర్మపురి, బుగ్గారం మండలాల విద్యాధికారిగా విధులు నిర్వర్తించి ఆయన అందరి మన్ననలు పొందారని అన్నారు. విద్యావేత్తగా దళిత సంఘాల నాయకుడిగా సమాజానికి ఆయన అందించిన సేవలకు వెలకట్టలేమని అన్నారు ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్టిసి అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దొంత రాజయ్య, చొప్పదండి అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు కదారి గంగరాజు, ఎస్సారెస్పీ విశ్రాంత ఉద్యోగి కదారి అనంతయ్య, మాల మహానాడు యువ నాయకులు కళ్లెం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీల్లో 1.10 లక్షల నగదు స్వాధీనం

**సూర్య, హుజురాబాద్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హుజురాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టిన నేపథ్యంలో ఒక వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా 1.10 లక్షల రూపాయలు తీసుకొని వెళ్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు హుజురాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్ తెలిపారు. హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన బొల్లవేణి సాంబయ్య వద్ద నగదు లభించిందని, దానికి ఎలాంటి ఆధారాలు ఆయన చూపకపోవడంతో నిబంధనల ప్రకారం సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా తమ అవసరాల నిమిత్తం డబ్బు తీసుకొని వెళ్లాలంటే ఆధారాలు తమ వెంట ఉంచుకోవాలని, లేని పక్షంలో వాటిని జప్తు చేయడం జరుగుతుందని, అవసర నిమిత్తం డబ్బు కావలసినవారు 50 వేల రూపాయల లోపు తీసుకొని వెళ్లవచ్చని, అంతకు పైన తీసుకెళ్లాలంటే మాత్రం ఆధారాలు తప్పనిసరి చూపాలని ఆయన తెలిపారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం.....

## రైతులు అధైర్య పడవద్దు

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

- 1 లక్షా 41 వేల 390 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈదురు గాలుల తో తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధర పై కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర పై కొనుగోలు చేయడం జరుగుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 20 వేల 761 మంది రైతుల నుంచి 1 లక్షా 41 వేల 390 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేసి వారికి 200 కోట్ల పైగా చెల్లింపులు బ్యాంకు ఖాతాలో జమ చేశామని అన్నారు.ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వానికి నివేదించి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలి

- పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ లక్ష్మీ రాజం

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

లోక్ సభ ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ లక్ష్మీ రాజం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి వేములవాడలోని నూతన లైబ్రరీ భవనం, సిరిసిల్ల గీతా నగర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. నేడు (బుధవారం) ఆఖరి రోజు అని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారు 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తీసుకురావాలని సూచించారు.



## 5K Run ద్వారా ఓటరు అవగాహన

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా 5K Run ను స్వీప్ నోడల్ అధికారి, ఎన్.రామాచారి జెండా ఊపి ప్రారంభించారు. ఇట్టి 5K Runను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంనుండి కమాన్, కోతిరాంపూర్ నుండి తిరిగి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఇందులో లక్ష్యం డిఫెన్ అకాడమీ, కరీంనగర్ నందు శిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. స్వీప్ నోడల్ అధికారి ఎన్.రామాచారి మట్లాడుతూ మే 13 2024 నాడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ఓటర్లందరు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. PD MEPMA బి. రవిందర్ మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లొంగ కుండా ఓటు చేయాలని, cVILGIL app 1950 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించడం ద్వారా ఎన్నికలు పారదర్శకంగా, నిజాయితీగా జరిగేటట్లు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్యం డిఫేన్స్ అకాడమీ విద్యార్థులతో పాటు, కోచ్ నయీమ్, %ఈూ% సిబ్బంది, మెడికల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షం... అపార నష్టం...

**సూర్య, చిగురు మామిడి**

మంగళవారం కురిసిన అకాల వర్షాలతో అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో పలుచోట్ల ఐకెపి సెంటర్లలో ఆరబోసిన వరి ధాన్యం తడిసిపోయింది. ఈదురు గాలులతో మామిడి పండ్లు నేలరాలడంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. భారీ గాలులకు విద్యుత్ స్తంభాలు, చెట్లు నెలకొరిగాయి. రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలి

### - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు.సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుల పై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనల పై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని



సూచించారు.ప్రజలు సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనల ను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఈ ప్రకటనలో తెలిపారు.



## ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా ఆలయ వార్షికోత్సవము ను గ్రామ ప్రజల సహకారంతో ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయము 6 గం "లకు గణపతి పూజ అనంతరం సాయినాధునికి అభిషేక పూజ అంగ పూజ హెూమ పూజ కార్యక్రమాలను వేద బ్రాహ్మణులు నిర్వహించగా ఆలయ పూజారులు రాజూరి జనార్ధన్ రాజూరి సద్గుణ చారి శ్రీ సత్యనారాయణ పూజను కన్నుల పండుగగా నిర్వహించారు ఈ మహెూత్సవానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా కృపా కటాక్షములు మండల ప్రజలందరిపై ఉండాలని పాడి పంటలకు కొదవ లేకుండా సుఖ సంతోషాలతో ప్రజలందరూ జీవించేలా స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ పోతరాజు రవి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు భత్తుల కమలాకర్ ఆలయ కమిటీ సభ్యులు ఉలిసే ప్రసాద్ దేవుడు మల్లేశం చిలుక త్రిభువన్ మర్రి లక్ష్మిరాజం సిరికొండ మల్లయ్య నాగుల శంకర్ వివిధ పార్టీల నాయకులు భక్తులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## చందుర్తిలో అకాల వర్షాలు

### - తడిసిన ధాన్యం రైతులకు అపార నష్టం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం రోజున అకాల వర్షాలు కురవగా రైతులు ఆరకాలం కష్టపడి పండించిన తడిసి ముద్దవ్వడంతో రైతులకు అపార నష్టం వాటిల్లింది నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ యూత్ రైతు సంఘం అధ్యక్షులు మర్రిరాజు అన్నారు ఇదిలాగా ఉండగా మండుతున్న ఎండల నుండి వర్షం కురవడంతో ఆయా గ్రామాల ప్రజలకు ఎండల నుండి కాస్త ఉపశమనం లభించింది.





## వేములవాడ లో మోడీ పర్యటనను అడ్డుకుంటాం

### - ఓయూ జేఏసీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు ప్రధాని మోదీ వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను అడ్డుకుంటామని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి,బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిగంటి వేణుగోపాల్ లు హెచ్చరించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ బీజేపీ పాలనలో గత పదేళ్ళలో 2014-2024 మధ్య 14,36,570 లక్షల కోట్ల రూపాయలు ధనవంతులు బ్యాంకుల నుండి తీసుకున్న ఋణాలను మోడీ మాఫీ చేశారు.పేద మధ్య తరగతి రైతులు బ్యాంకుల నుండి రుణం తీసుకుంటే ఒక్క పైసా మాఫీ చేయలేదనీ, పేదవారిని కొట్టి బడా పారిశ్రామిక వేత్తలకు దేశ సంపదను బీజేపీ ప్రభుత్వం దోచి పెట్టడమే పనిగా పెట్టుకుందని అన్నారు.దేశ సంపద పంపిణీలో తీవ్ర అసమానతలకు కారణం మోడీ పాలనే కారణమని,ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఉద్యోగాల ఊసే మరిసిపోయాడనీ అన్నారు.ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీ,బిఆరెస్ పార్టలకి అవకాశం ఇస్తే దేశ ప్రజల బతుకులు అధోగతిపాలు అవుతాయని వారు అన్నారు.బారత రాజ్యాంగ%శీ%ను రక్షించే కాగ్రెస్ పార్టీకి ఓటు వేసి కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నరేంద్రమోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### - భాజపా జాతీయ ప్రధానకార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణం,బాల్ నగర్,కోర్టు మైదానంలో నేడు ఉదయం 8:30 గంటలకు నిర్వహించనున్న నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, భాజపా కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భాజపా శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. మరోసారి మన మోదీ సర్కార్ దిశగా, భారతీయ జనతా పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ కరీంనగర్ విజయసంకల్ప సభను వేములవాడ పట్టణంలోని జగిత్యాల బై పాస్ రోడ్డు,కోర్టు మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరుకానున్నారని, ఉదయం 8 గంటలకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ప్రధాని మోదీ దర్శించుకొని అనంతరం 8:30 గంటలకు బహిరంగ సభకు విచేస్తారని, వేములవాడ రాజన్న సాక్షిగా ....సంఘటిత శక్తిని చాటాలని ఈ సందర భ్ంగా బండి సంజయ్ కుమార్ భాజపా శ్రేణులకు,ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ఈదురు గాలులతో నేల కూలిన కరెంట్ స్తంభాలు.. తాడిచెట్లు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో దీని తాకిడికి గ్రామంలోని పలు విద్యుత్ స్తంభాలు,తాడిచెట్లు నేలకూలాయి. ఈ ఘనటనలో ఎలాంటి ప్రాణనష్టం గానీ, ఆస్తి నష్టం కానీ సంభవించకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.




## స్వీప్ అవగాహన సదస్సు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఓటు హక్కు ఉన్న వారందరూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో తమ ఓటు వేయాలని స్వీప్ ఆద్వర్యంలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు .స్వీప్ (SYSTAMTIC VOTER EDUCATION AND ELECTRORAL PARTICIPATION)ఆద్వర్యంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య భవనంలో 'ఐ ఓటు ఫర్ ష్యూర్' ఓటు హక్కు నా బాధ్యత' పై సమాఖ్య ఆఫీసు బాధ్యులు, వీఓ ప్రెసిడెంట్లు, వీఓఏలకు అవగాహన కల్పించారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతం అవుతున్న శివాలయ భూములు

**సూర్య ముస్తాబాద్**



స్థానికంగా ఉన్న పోతుగల్ రోడ్డులో గల శివాలయ భూమి అన్యాక్రాక్రాంతం అవుతుందని సామాజికకార్యకర్త చింతోజు బాలయ్య అన్నాడు. మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటులో బాలయ్య మాట్లాడాడు. శివాలయం భూమి ఆక్రమణకు గురి అవుతుందని ఆవేదన వ్యక్తం చేశాడు.1133, 1134,1135 సర్వే నెంబర్ లలో దాదాపు 1.19 ఎకరాలు ఉందని, ఆలయ ప్రాంగణం మినహా మిగులు భూమి కొందరు వ్యక్తులు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని బాలయ్య అన్నాడు.ఈ ఆక్రమణలు 1995 నుండే ఆక్రమణలు జరుగుతున్నాయని బాలయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. దేవాదాయ శాఖ తక్షణమే స్పందించి ఆక్రమిత భూములను స్వాధీన పర్చుకోవాలని కోరాడు. మండల కేంద్రంలో ఇంత తంతు జరుగుతున్న కూడా నాయకులు,ప్రజలు, శివాలయ భక్తులు ఈ ఆక్రమణల పై ఆరా తీయాలని కోరాడు.ఎం ఎల్ ఏ కేటీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ లు తక్షణమే స్పందించి ఆలయానికి సంబందించిన భూములు కాపాడాలని కోరాడు.

# అసమర్థ కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడిద్దాం...

## -మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనే ప్రజా సంక్షేమం

## -తాను ఎంపీగా గెలిస్తేనే సింగరేణికి మనుగడ -బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణకు శాపంగా మారిన అసమర్థ కాంగ్రెస్ సర్కార్ పార్టీకి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతో ప్రజలు, కార్మికులు, రైతులు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కోరారు. ఈ మేరకు మంగళ వారం రామగుండం నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన చేతగాని కాంగ్రెస్ పార్టీని 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. ఉదయం పట్టణంలోని కూరగా యల మార్కెట్ లో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఆయన మార్కెట్ వ్యాపారస్తులను, ప్రజలను కలుస్తూ వారిని ఆప్యాయంగా పలకరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మంచిగ ఉండే.. కాంగ్రెస్ వచ్చింది.. మా బతు కులు రోడ్డు మీద పడ్డయ్ అంటూ పలువురు మహిళలు, వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశా రు. అనంతరం ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటిలో సంతోషం వెల్లివిరిసిందని అన్నారు. మనకోసం, మన అభివృద్ధి కోసం పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని, తెలంగాణ రాష్ట్రానికి ఏ విధమైన ఇబ్బంది కలిగినా వీరోచితంగా పోరాడే పార్టీ ఒక్క బీఆర్ఎస్ మాత్రమేనని చెప్పుకొ చ్చారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడా లన్నా.. నిధులు తేవాలన్నా.. కేవలం అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమనే వాస్తవ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. రైతులను, మహిళలను, యువకులను మోసం



చేసిన ఘణ చరిత్ర కాంగ్రెస్ కే దక్కిందని, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, దళిత బంధు, ఆసరా పెన్షన్ తదితర పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. అధికార వ్యామోహం కోసం పరితపిస్తున్న కాంగ్రెస్ కు తగిన రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి, తనను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొప్పుల ఈశ్వర్ కోరారు. ఇంకా ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కార్పొరేటర్ పెంట రాజేష్, నాయకులు నారా యణదాసు మారుతి, అచ్చ వేణు, నూతి తిరుపతి, తోట వేణు, వంశీకృష్ణ, కిషన్ జీ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇక్కడ సింగరేణి సంస్థకు చెందిన ఆర్జీ-1 జిడికె-2ఏ బొగ్గు గని కార్మికులను కలిసిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ 13న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికునిగా పనిచేసిన తనకు కార్మికుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండడమే కాకుండా, తాను 30 ఏళ్ల క్రితం సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సదుపాయాల కల్ప నకు వీరోచిత పోరాటాలు చేయడమే కాకుం డా జైలు జీవితాన్ని అనుభవించిన సంద ర్భాలను గుర్తు చేశారు. సింగరేణి సంస్థ ప్రమాదంలో ఉందని, ప్రైవేటీకరణకు కుట్రలు జరుగుతు న్నాయని, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వస్తే సింగరేణి సంస్థను నిర్వీర్యం చేస్తారని హెచ్చరించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్దలు విదేశాల నుంచి బొగ్గును దిగుమతి చేసుకోవడమే కాకుండా, తెలంగాణలోని బొగ్గు నిలువలను ప్రైవేటు వారికి అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని, వీటిని తిప్పి కొట్టాలంటే తనను ఎంపీగా గెలిపించుకుంటే పార్లమెంటులో కార్మికుల గొంతునై కొట్లాడుతానని హామీ ఇచ్చారు. తదుపరి గోదావరిఖని బార్ అసోసియేషన్ కార్యాలయంలో స్థానిక న్యాయవాదులను కొప్పుల ఈశ్వర్ కలిసి తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి



చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో న్యాయవాదుల పాత్ర కీలకమైన విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, సాధ్యంకాని హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలను అధోగతి పాలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, బార్ అసోసియేషన్ బాధ్యులు తౌటం సతీష్, రాంటెంకి శ్రీనివాస్, పులిపాక ప్రవీణ్, గోశిక ప్రకాష్, సీనియర్ న్యాయవాదులు నడిపెల్లి కిషన్ రావు, సంజయ్ కుమార్, శైలజ, మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఆ తదుపరి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ముందుగా జనగామ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి ఆడపడుచుకు రూ.2500లు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదని, పెన్షన్ రూ.4000 కు పెంచి అందిస్తామని చెప్పారే తప్ప ఇప్పటికీ అతీగతీ లేదని, ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదని, 6 గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మన బతుకులను ఆగమాగం చేసుకున్నామని.. మళ్ళీ ఆ తప్పిదం చేయకుండా ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అండగా నిలిచి, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు.

# మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకం..

## - అప్రమత్తంగా విధులు నిర్వహించాలి..

## - ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్లోని ఆడిటోరియంలో ఎన్నికల్లో విధులు నిర్వర్తించే మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా హాజరై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, ఏ చిన్న పొరపాటు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు బాధ్యతయుతంగా పనిచేయాలని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రఫులు దేశాయ్ మాట్లాడుతూ ఈసీ మార్గదర్శకాలపై మైక్రో అబ్జర్వర్లకు అవగాహన ఉండాలని సూచించారు. నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఉదయం మాక్ పోలింగ్ నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఎల్డిఎం ఆంజనేయులు, ఈవీఎంస్ నోడల్ అధికారి కిరణ్ ప్రకాష్, కలెక్టరేట్ సూపరిండెంట్ మాధవి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిశుగృహ నుండి శిశువు దత్తత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ శిశుగృహలో పెరుగుతున్న 4 నెలల శిశువును చెన్నయ్‌కి చెందిన దంపతులకు అధికారులు దత్తతకు ఇచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఈ దత్తత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా చెన్నయ్‌కు చెందిన దంపతులు శిశువును దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డిసిపిఓ శాంత, సి.డబ్ల్యు.సి మెంబర్ కలింగశేఖర్, శిశుగృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేశ్, డేటా అనలిస్ట్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.




# ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - ఈవీఎం గోదాం సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ లోని ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఫస్ట్ లెవెల్ చెకింగ్లో రిజెక్ట్ అయిన ఆరు బ్యాలెట్ యూనిట్లను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీటిని హైదరాబాద్ లోని సీఈఓ కార్యాలయానికి పంపిస్తున్నామని తెలిపారు. తగిన భద్రత మధ్య జాగ్రత్తలు తీసుకుంటూ తరలిస్తామని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవీఎంఎస్ నోడల్ అధికారి కిరణ్ ప్రకాష్, కలెక్టరేట్ సూపరిండెంట్ శ్రీవాణి, రాజకీయ పార్టీల నాయకులు మడుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్, కళ్యాడపు ఆగయ్య, బర్కత్ అలీ, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి మోడీ పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - 1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు..

## - అధికారులకు, సిబ్బందికి బందోబస్తు సందర్భంగా పూర్తి వివరాలతో బ్రీఫింగ్ ఇచ్చిన జిల్లా ఎస్పీ..

**సూర్య వేములవాడ టౌన్**

ఈ నెల 08 వ తేదీన రోజున జిల్లా పరిధిలోని వేములవాడ పట్టణంలో పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడ%శీ% జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. ఈ రోజు వేములవాడ పట్టణంలోని మహారాజా గార్డెన్ లో ఏర్పాటు చేసిన బందోబస్తు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు పాల్గొని అధికారులకు, సిబ్బందికి పూర్తి వివరాలతో బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ యొక్క పర్యటనలో భాగంగా దాదాపు 1200 మంది అధికారులు సిబ్బంది పాల్గొననున్నారు. బందోబస్తును 10 సెక్టార్ల గా విభజించి ఎస్పి మరియు అదనపు ఎస్పి స్తాయి అధికారులను బాధ్యులుగా నియమించడం జరిగింది. బందోబస్త్ కి వచ్చిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లనే పూర్తి చేసినట్లు తెలిపారు. సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను పూర్తి అప్రమత్తతో ఐడి కార్డులను తప్పనిసరిగా ధరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. హెలికాప్టర్ వద్ద విధులు నిర్వహించేవారు అలర్ట్ గా ఉండాలని హెలికాప్టర్ వద్దకు ఎవరిని రానివ్వకూడదని సూచించారు. ప్రతి అధికారి బందోబస్తు కేటాయించిన ప్రాంతం పై పూర్తి అవగాహన మరియు చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి



వెళ్ళకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు ఎస్.ఐ లు, ఇతర జిల్లా నుంచి వచ్చిన డిఎస్పీలు సి.ఐలు, ఎస్సైలు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.